ప్రజాశక్తి

శుక్రవారం 28 జులై 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



నందిగామ మండలం ఐతవరం వద్ద జాతీయ రహదారిమీదుగా ప్రవహిస్తున్న మునేరు వరద నీరు

ఉగ్ర మునేరు

జాతీయ రహదారిపైకి నీరు ❁ రాకపోకలు నిలిపివేత

❁ ప్రకాశం బ్యారేజికి వరద ❁ వరదలో చిక్కుకున్న 10 మంది కూలీలు

ప్రజాశక్తి - నందిగామ, కంచికచర్ల : నందిగామ మండలం ఐతవరం వద్ద జాతీయ రహదారిపైకి మునేరు వరద నీరు చేరడంతో ట్రాఫిక్ రెండు కిలోమీటర్ల మేర స్తంభించింది. ఉధృతంగా వస్తున్న వరదతో అప్రమత్తమైన అధికారులు విజయవాడ వైపు వచ్చే వాహనాలను ఐతవరం వద్ద, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను కీసర టోల్ గేట్ వద్ద నిలిపివేశారు. ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి వరద ఉధతిని వీక్షిస్తున్నారు. 2004, 2006 సంవత్సరాల్లోనూ జాతీయ రహదారిపైకి మునేరు వరద పొంగి ప్రవహించింది. 2009లో కూడా వరద ఉధతంగా ప్రవహించడంతో అర కిలోమీటరు మేర జాతీయ రహదారి పూర్తిగా కోసుకుపోయింది. ప్రస్తుతం మునేరు వరద క్షణక్షణం పెరగటంతో జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. అలాగే ఆయకట్టు పరిధిలోని సుమారు 16 వేల హెక్టార్లకుపైగా మెట్ట, మాగాణి, అపరాల పంటలు పూర్తిగా నీట మునిగాయి. పలు పంట పొలాలు సైతం పూర్తిగా కోతకు గురయ్యాయి. వరద ఉధతిని నందిగామ ఆర్‌డిఒ రవీంద్రబాబు, ఎసిపి జనార్ధన్ నాయుడు పరిశీలించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కీసర వద్ద మునేరుకు వరద పోటెత్తింది. వైరా, కట్టెలేరు, మునేరుకు వరద ప్రవాహం పెరగడంతో నందిగామ మండలం కూడలి, వీరులపాడు మండలం పల్లంపల్లి వద్ద కాజ్ వేపై రాకపోకలు నిలిచిపోయాయి. కంచికచర్ల మండలం కీసర వద్ద వైరా, కట్టలేరు, మునేరు కలిసి కృష్ణానదిలో కలుస్తాయి. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం 2 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణానదిలో కలిసినట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. మునేరు తీర ప్రాంతంలో పంటలు నీట మునిగాయి. అలాగే కంచికచర్ల మండలం కీసర – గండేపల్లి గ్రామాల మధ్య నాగుల వాగు వరద నీరు రోడ్డుపై ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధతిని కంచికచర్ల తహశీల్దార్ పి.శంకరరావు, ఎంపీడీవో కె.బాల శంకరరావు, డిప్యూటీ తహశీల్దార్ షేక్ నాగులు మీరా, సిఐ ఐవి.నాగేంద్ర కుమార్ పరిశీలించారు.



తోట్లవల్లూరు మండలం భద్రిరాజుపాలెంలో ముంపునకు గురైన పొలాలను పరిశీలిస్తున్న ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, నాయకులు బి.సీతారామిరెడ్డి, బి.ప్రసాద్, టి.సుబ్బారావు తదితరులు

వర్ష బాధిత రైతులకు రూ.10 వేల చొప్పున ఇవ్వాలి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

వర్షాలకు నష్టపోయిన పంటలను వెంటనే లెక్కించి నష్టపోయిన రైతులు తిరిగి పంటలు సాగు చేసుకొనేందుకు ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు జిల్లాలోని వేలాది ఎకరాల్లో వెద జల్లిన, నాట్లు వేసిన వరి, నాట్లకు సిద్ధం చేసిన నారుమళ్ల ముంపునకు గురయ్యాయని పేర్కొన్నారు. డ్రైన్లు, పంట కాల్వల్లో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క తొలగించకపోవడంతో నీరు ఎగదన్ని పంట పొలాలను ముంచాయని ఆయన పేర్కొన్నారు. పొలాల్లోని నీరు బయటకు పోవడానికి మరో మూడు నాలుగు రోజులు పడుతుందని తెలిపారు. రైతులు ఇప్పటికే ఎకరానికి రూ.10 వేల వరకూ పెట్టుబడి పెట్టారని తెలిపారు. ముంపు కారణంగా చిన్న, సన్న కారు రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఇప్పటికైనా కాల్వలు, డ్రైన్లలోని గుర్రపుడెక్క, తూడు తొలగించాలని నరసింహారావు డిమాండ్ చేశారు.

బ్యారేజి ఇన్‌ఫ్లో 1.79 లక్షల క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 1.67 లక్షలు

ప్రజాశక్తి - విజయవాడ : పకాశం బ్యారేజికి వరద ఉధృతి మరింత పెరుగుతోంది. గురువారం రాత్రి 10 గంటల సమయానికి మునేరు, వైరా, కట్టలేరు వాగుల నుంచి లక్షా 78 వేల 850 క్యూసెక్‌ల వరద నీరు ప్రకాశం బ్యారేజికి వచ్చి చేరుతోంది. దీంతో ఇరిగేషన్ అధికారులు బ్యారేజికి చెందిన 70 గేట్లను 4 అడుగుల మేర పైకెత్తి వరద నీటి దిగువకు విడుదల చేస్తున్నారు. కాల్వలకు నీటి సరఫరాను నిలుపుదల చేశారు. రాత్రి 10 గంటల సమయానికి లక్షా 78 వేల 850 క్యూసెక్కుల వరద నీరు బ్యారేజికి రాగా, లక్షా 66 వేల 917 క్యూసెక్కుల నీటిని దిగువ విడుదల చేస్తున్నారు. బ్యారేజి వద్ద 12 అడుగల నీటి మట్టం కొనసాగుతోంది.

కోడూరు-అవనిగడ్డ రోడ్డు నిర్మించాలి

రోడ్డుపై వినూత్న నిరసనలో సిపిఎం నేతలు వైఎన్, రఘు డిమాండ్

ప్రజాశక్తి - కోడూరు : కోడూరు – అవనిగడ్డ ప్రధాన రహదారిని తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన మాచవరం గ్రామం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ అవనిగడ్డలో జరిగిన బహిరంగ సభలో సాక్షాత్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కోడూరు – అవనిగడ్డ రోడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ హామీ ఇచ్చి దాదాపు 9 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఈ రహదారిని నిర్మించలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్,



స్థానిక ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు దష్టికి పలుమార్లు కోడూరు మండల ప్రజలు, సిపిఎం నాయకులు తీసుకెళ్లినా, స్పందన కార్యక్రమాల్లో అర్జీలు సమర్పించినా ప్రయోజనం లేకుండాపోతోందన్నారు. అధ్వాన్నస్థితిలో ఉన్న ఈ రహదారిపై ప్రయాణిస్తున్న పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా (మిగతా 6లో)

(మరికొన్ని వార్తలు లోపలి పేజీల్లో)



ప్రత్యేక విభాగాలను ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి విడదల రజని

'కార్పొరేట్'కు ధీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో సేవలు

మంత్రి విడదల రజని

పాత ప్రభుత్వాస్పత్రిలో ఎస్ఎన్‌సియు, ఎన్ఐసియు ప్రత్యేక విభాగాలు ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని రాష్ట్ర వైద్య (మిగతా 6లో)

రైతుల సంక్షేమానికి కృషి

కెడిసిసిబి నూతన చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రైతుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కషి చేస్తానని కష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నూతన చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి స్పష్టం చేశారు. కష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్‌పర్సన్‌గా గురువారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతోపాటు మరో ఆరుగురు డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం తాడిగడప అన్నే వారి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెతో పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారధి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించారని అన్నారు. బ్యాంక్‌ను అభివద్ధిపథంలో నడిపేందుకు తన శాయశక్తులా కషి చేస్తానన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళతానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఎ పార్థసారధి మాట్లాడుతూ వైసిపి కోసం ఎంతో కషి చేసిన తాతినేని పద్మావతి...ఏ పదవిని అలకరించినా ఆ పదవికి తగిన న్యాయం చేశారని కొనియాడారు. అలాగే ఈపదవితో కూడా ఆమె రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, ఎంఎల్ఎలు సామినేని ఉదయభాను, వెలంపల్లి శ్రీనివాస్, మొండితోక జగన్మోహనరావు, సింహాద్రి రమేష్ బాబు, వైసిపి నేతలు దేవినేని అవినాష్, తోలేటి శ్రీకాంత్, బ్యాంక్ సిఇఒ శ్యాం మనోహర్, పలువురు పిఎసిఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న తాతినేని పద్మావతి, చిత్రంలో ఎంఎల్ఎ సారధి తదితరులు

పంచాయతీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-మైలవరం: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టి ఎంపీడీవో వరలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలు తరబడి పంచాయతీ కార్మికులకు జీతాలు రాక పస్తులు ఉంటున్నారని, పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికులు గ్రీన్ అంబాసిడర్లకు 20 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ఎర్రంశెట్టి వీరమ్మ, దుర్గభవానీ, రవి మల్లేశ్వరి, సంధ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 20 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, గ్రీన్ అంబాసిడర్లకు, పంచాయతీ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ రామనాథం, కార్మికులు టి నాగలక్ష్మి, మార్తమ్మ, భూలక్ష్మి, ముత్తమ్మ, రమణ, శ్రీను, కృష్ణ, పుల్లమ్మ, లక్ష్మి, కుమారి, సత్యవతి పాల్గొన్నారు.







వర్షానికి కూలిపోయిన ఇళ్లను పరిశీలిస్తున్న సత్యబాబు

పక్కా ఇళ్లు నిర్మించండి : సిపిఎం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 49వ డివిజన్ టైలర్‌పేట కళ్యాణ మండపం వీధిలో వర్షాలకి కూలిపోయిన ఇళ్ల స్థానంలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సంబంధిత అధికారులకు సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. గత కొద్ది రోజుల కురుస్తున్న వర్షాల వల్ల వెంకాయమ్మకు చెందిన మట్టి గోడల ఇల్లు కూలిపోయింది. వారు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలిసి సిపిఎం పశ్చిమ సిటీ బందం గురువారం ఆ ప్రాంతంలో పర్యటించింది. కొండ ప్రాంతాలకు పేదల గృహ నిర్మాణాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సహాయం ఇవ్వడం లేదని సత్యబాబు తెలిపారు. రిటైనింగ్ వాల్ లేక కొండ చరియలు జారిపడి తీవ్రమైన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నగరపాల సంస్థ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

30న జిల్లాస్థాయి చెస్ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ ఆదివారం పోరంకిలోని గ్రీన్ స్కూల్ నందు జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహించనున్నట్లు కృష్ణాజిల్లా చెస్ అసోషియేషన్ సెక్రటరీ యన్.యమ్.ఫణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ -15 బాల బాలికల జట్లు ఎంపికలకు సంబంధించి పోటీలు, సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలపిఆరు. ఈటోర్నమెంట్‌లో పాల్గొనేవారు ఎపిచెస్ డాట్ ఓఆర్‌జిలో తమ పేర్లను శనివారం రాత్రి 8 గంటలలోపు నమోదుచేసుకోవాలన్నారు. స్పాట్ ఎంట్రీలు ఉండవని తెలిపారు. ఈటోర్నమెంట్ నుండి నలుగురు బాలికలు, బాలికలను ఎంపికచేయనున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన క్రీడాకారులు ఆగస్టు 24 నుండి 27వ తేదీ వరకు అనంతపురంలో జరుగనున్న రాష్ట్రస్థాయి అండర్ -15 చెస్ పోటీలకు కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. వీటికి సంబంధించిన ఇతర వివరాలకు 9700 775 220 ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలియచేశారు.

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కంటి సమస్యలను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో కండ్లకలక రాకుండా ముందు జాగ్రత్తగా తీసుకునే హోమియో పిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు వీ. శేషగిరిరావు, డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, అధ్యాపకులు సీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



29న పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రముఖ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య సంపాదకత్వంలో రచయిత డాక్టర్ ఎం. ప్రభాకర్ రచించిన వీరులు, వైద్యులు, విద్వాంసులు పుస్తక ఆవిష్కరణ సభ ఈ నెల 29వ తేదీ ఉదయం 10.30 గంటలకు నగరంలోని గాంధీనగర్ శ్రీరామ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మల్కాపురం కనకారావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పుస్కకావిష్కరణ సభలో సీనియర్ ఐఏఎస్ అధికారి బి రామారావు పుస్తక ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. డిఐజి కేవీ మోహన్‌రావు, అసిస్టెంట్ ఐజీ ఎం. రవీంద్రనాథ్ బాబు, ట్రెజరీ విభాగపు జాయింట్ డైరెక్టర్ కె. సురేంద్రనాథ్ బాబు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఉద్యోగుల నియామక సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని వివరించారు.

సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: వివిధ ధ్రువీకరణ పత్రాలు పొందడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక 22వ డివిజన్ దోబిఖానా కొత్త కమ్యూనిటీ హాలు వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 21, 22 డివిజన్లలోని ఆయా సచివాలయాల పరిధిలో వివిధ ధృవీకరణ పత్రాలను అందజేశారు. అవినాష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఏదో ఒక సర్టిఫికెట్ అవసరం ఉంటుందని, వాటిని పొందడానికి గతంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేందని, కానీ సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో సచివాలయాల పరిధిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వివిధ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆదాయం, కులం, జననం, మరణం తదితర వాటి కోసం వందలాది ధృవీకరణ పత్రాలను కేవలం ఒకే రోజులో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇది ప్రజలకు ఒక సదవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, ఎసిపి సత్యవతి, జోనల్ కమిషనర్ డాక్టర్ ఎ రవి చంద్, డివిజన్ అధ్యక్షులు జోగరాజు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, నాగిరెడ్డి, పులి రమణారెడ్డి, ఫజలుద్దున్, గోపాల్ రెడ్డి, జావీద్ పాల్గొన్నారు.



కిడ్నీ మార్పిడికి నకిలీ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-భవానీపురం

నగరంలో వరుసగా చోటు చేసుకుంటున్న కిడ్నీ ఉదంతాలు కలకలం రేపుతున్నాయి. తాజాగా గురువారం భవానీపురంలో కిడ్నీ మార్పిడికి సమర్పించిన ధవీకరణ పత్రాలు అనుమానాస్పదంగా ఉండటంతో పశ్చిమ ఎమ్మార్వో లక్ష్మి విచారణ చేపట్టారు. గాడి చిన్న తన భర్త సురేష్‌తో కలిసి భవానీపురం బాలభాస్కర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. తూర్పుగోదావరి జిల్లా జితిక గ్రామానికి చెందిన నల్లమిల్లి దీపక్‌రెడ్డి తమ బంధువని చెప్పి, కిడ్నీ ఇవ్వటానికి అనుమతివ్వాలంటూ ఈ నెల 26వ తేదీ పశ్చిమ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. అందులో ఇంటి పేర్లతో సహా కుల ధవీకరణ పత్రాలు తప్పుగా ఉండటంతో అనుమానం వచ్చి ఆమె తనిఖీలు నిర్వహించి నకిలీపత్రాలు ఇచ్చారని నిర్ధారించుకుని వెంటనే భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు బంధువు (తమ్ముడి)గా నకిలీ పత్రాలు సమర్పించిన మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భవానీపురం సీఐ సలాం తెలిపారు. కేసును లోతుగా దర్యాప్తు చేస్తామని వెస్ట్ ఎసిపి హనుమంతరావు తెలిపారు.



కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-వన్‌టౌన్: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హింసాకాండను వ్యతికేకిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గురువారం 50వ డివిజన్ క్వారీ ప్రాంతంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, వి. స్వప్న పాల్గొని మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న మత వర్గ ఘర్షణలు మరియు అక్కడ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు ఖండించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటివరకూ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో మహిళలపై హింసను అరికట్టాల్సిన బాధ్యత అక్కడి రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, కమిటీ సభ్యులు ఎస్.కె రహిమా బేగం పాల్గొన్నారు.

కార్మిక, కర్షక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మైలవరం: మోడీ దుష్పరిపాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరిగే కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు కోరారు. స్థానిక రైతు సంఘం కార్యాలయంలో గురువారం సదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ బిల్లును పార్లమెంట్లో ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పంటలకు కనీస మద్దతు ధరలను నిర్ణయించాలన్నారు. వ్యవసాయ మోటార్లు బిగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి చాట్ల సుధాకర్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఎం.చరణ్‌తేజ్ తదితరులు పాల్గొన్నారు.



ముంపు ప్రాంతాల్లో జనసేన నేతల పర్యటన

ప్రజాశక్తి-భవానీపురం

జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష గురువారం డివిజన్‌లో వర్షాలకు మునిగిన ప్రాంతాలలో పర్యటించి, స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భలంగా స్థానిక ప్రజలు కొందరు ప్రియదర్శిని కాలనీలో తాగునీటీ సమస్యల గురించి, హెచ్.బి. కాలనీలో డ్రైనేజీ సమస్యల గురించి, అదేవిధంగా రోడ్ల సమస్య గురించి పోతిన మహేష్ వద్ద వాపోయారు. ప్రియదర్శిని కాలనీలో అందే కిషోర్‌కి తొంటే విరిగి ఆపరేషన్ చేయించుకుని ఇంట్లోనే ఉన్నందు వల్ల, ఆ కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు బాధితులకు అందజేశారు. జనసేన కార్యకర్త తండ్రి గుంటూరు జార్జ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సందర్భంగా వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, అశోక్, అల్లాబక్షు, ఇర్ఫన్, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-వన్‌టౌన్: వాటర్ విభాగంలో పనిచేస్తున్న 12 సంవత్సరాల సీనియార్టీతో విధులు నిర్వహిస్తున్న కార్మికులను నూతనంగా వచ్చిన రక్ష కాంట్రాక్ట్ సంస్థ 65 మంది కార్మికులను తొలగించి రోడ్డుపాలు చేయడం అన్యాయమని సిఐటియు పశ్చిమ నగర ఉపాధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ కార్యాలయం వద్ద గురువారం కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ జీవో ప్రకారం వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, వారాంతపు సెలవులు, బోనస్సు వంటి కనీస చట్టాలు అమలు చేయకుండా కార్మికుల కష్టాన్ని కాంట్రాక్టు సంస్థలు దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ స్వచ్ఛ సర్వేక్షన్‌లో వరుసగా మూడు విడతలుగా ర్యాంకులు సాధించినా కార్మికులను రోడ్లు పాలు చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఆదిలక్ష్మి, సునీత. ప్రసన్న. దుర్గ, సుజాత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





కెవిలో మౌలిక వసతులకు రూ.2.50 కోట్లు

- జాతీయ విద్యావిధానం వార్షికోత్సవంలో అగర్వాల్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : పిఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయంలో మౌలిక వసతుల కల్పనకు నాలుగేళ్లలో రూ.2.25 కోట్ల నుంచి రూ.2.50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు విశాఖపట్నం కేంద్రీయ విద్యాలయం-2 ప్రిన్సిపాల్ నిషేకాంత్ అగర్వాల్ తెలిపారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 మూడో వార్షికోత్సవాన్ని మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయంలో గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యాలయంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిషేకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం రూ.1.05 కోట్లు విడుదల అవుతాయన్నారు. ఈ నిధులతో విద్యాలయంలో నైపుణ్య కేంద్రాలు, డిజిటల్ పరికరాలను సమకూరుస్తారని తెలిపారు. నూతన విద్యావిధానంలో భాగంగా నిపున్ భారత్ మిషన్‌లో విద్యార్థుల ఆరోగ్యం శ్రేయస్సు, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ముఖ్య సామర్థ్యాలను గుర్తిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ జె.సత్యనారాయణ, ప్రధానో పాధ్యాయులు గ్లోరీ స్వరూపారాణి, సీనియర్ ఉపాధ్యాయులు ఆర్.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు లోని సోషల్ వెల్ఫేర్ ఉమెన్స్ హాస్టల్, డైట్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు ఎస్సై వి. ఎసేబు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆడపిల్లల పైన జరుగుతున్న అఘాయిత్యాలు మరియు దౌర్జన్యాల బారిన పడకుండా ఉండేందుకు తగు సూచనలను డైట్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా మాట్లాడాలి, ఏవిధంగా ప్రవర్తించాలి, దిశా యాప్ తదితర అంశాలపై వివరించారు. అలాగే కాలేజ్, హాస్టల్ యాజమాన్యంకు భద్రత ఏర్పాట్లు విషయం లో తగు సలహాలు, సూచనలు చేశారు.డైట్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు. ఏఎస్ఐ జొన్నలగడ్డ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్ పారాటాలకు సిద్ధంగా ఉండాలి



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ పారాటాలకు సిద్ధంగా ఉండాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ ఎన్ దేవేంద్రరావు పిలుపు నిచ్చారు. జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో గురువారం సంఘ జిల్లా అధ్యక్షురాలు గడిదేశి వనజ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేంద్రరావు మాట్లాడుతూ ఎన్నికలముందు జగన్మోహన రెడ్డి ఇచ్చిన హామి ప్రకారం వెంటనే రెగ్యులర్ చెయ్యాలని, అప్పటిలోగా కనీస వేతనాలు ప్రకారం 32,679 జాతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు గడిదేశి వనజ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 12 నెలల వేతనాలు, స్త్రీలకు మెటర్నిటీ లీవులు, ఎక్స్ గ్రేషియా,ఉద్యోగుల రిక్వెస్ట్, జదిలీలు అని కాబట్టి వీటిని అమలు చేయించుకునే వరకు అందరు ఐక్యతతో ఉండాలన్నారు.జిల్లా గౌరవాధ్యక్షులు అంకాని శేషుబాబు మాట్లాడుతూ కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఈ పి ఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు, కటాఫ్ తేదితో సంబంధంలే -కుండా అందరిని రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశానికి జిల్లా, నాయకులు లంకపల్లి సుజాత, డొక్కు శుభాషిణి, తేళ్ళఅశోక్, పేర్ని శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన



ఉయ్యూరులో ధర్నా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ప్రజాశక్తి- ఉయ్యూరు : అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారి ఆందోళనలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు గురువారం విద్యుత్ శాఖ రెవిన్యూ డివిజన్ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, డైరెక్ట్ పేమెం ట్, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగ లను క్రమబద్ధీకరించి, పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను అమలుపరచాలని ని నాదాలు చేశారు. ఈసందర్భంగా ఈఈకు వినతి పత్రం అందజేశారు. 1109 యూనియన్ నాయకుడు రాఘవేంద్రరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** రాష్ట్ర ప్రభుత్వ దష్టికి పలుమార్లు విద్యుత్ ఉద్యోగుల సమస్యలను తీసుకువెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకుంటే రాబోవు రోజుల్లో సమ్మె చేపడుతామని అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని జేఏసీ గుడివాడ డివిజన్ చైర్మన్ రామ్మోహన్‌రావు హెచ్చరించారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యలయం వద్ద విద్యుత్ జెఏసి నాయకలు అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిప్లమా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బి.శ్రీనివాస్, గుడివాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకష్ణ, విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు డేవిడ్‌రాజు, రామయ్యలతో కలసి రామ్మోహనరావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి మేలు

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాలలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంవారి కషి విజ్ఞాన కేంద్రంలో 14 విడత ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేసే ప్రత్యక్ష ప్రసార రైతులకు, విద్యార్థులకు గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా కషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా బి నవీన్ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులకు మేలు చేసేలా కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధిని అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డా. వి.మంజువాణి ప్రధానమంత్రి ఉపన్యాసం అనువదిస్తు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డా.కె.రేవతి. డా.ఎం.వెంకటలక్ష్మి, జె. యశ్వంత్ కుమార్, జి.కష్ణవేణి, రైతులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని ఆందోళన

ప్రజాశక్తి-గుడివాడ : పామర్రు నియోజకవర్గంలోని నిభానపూడి గ్రామంలో 9వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల దళిత బాలికపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరతూ ముస్లిం, దళితుల అధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద బాలికపై అత్యాచారం ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్, ముస్లీం నాయకులు అబ్దుల్ బేగ్, మునీరు భాషాలు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసన



గుడ్లవల్లేరులో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలు, హింసకు కారకులైన నిందితులందరినీ కఠినంగా శిక్షించి భాదితులకు న్యాయం చేయాలని కోరుతూ సిఐటియు అంగన్వాడీ యూనియన్ ఆద్వర్యంలో గుడ్లవల్లేరులో గురువారం ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి ఎమ్.జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై హింస దౌర్జన్యాలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయని, దీనిని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు. సిఐటియు నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మణిపూర్ హింసను కార్మికవర్గం ధైర్యంగా ముందుకు వచ్చి ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.విజయకుమారి, ఎన్. నాగరాజకుమారి, మౌనిక గ్రేస్ వాణి, సునీత, వెంకటేశ్వరమ్మ, ఉష, నాగలక్ష్మి, నక్షత్రం లక్ష్మేశ్వరి, అమ్మాజీ, రత్న, అనుపమ, రంగవాని, వీరకుమారి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు నిరసనగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-చల్లపల్లి : మణిపూర్ రాష్ట్రంలో సాగుతున్న మారణకాండకు నిరసనగా పాస్టర్ సంఘ నాయకులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. మేడికొండ మరియకుమార్, గుడిసేవ ప్రదీప్ కుమార్, గోల్కొండ ఏసుదాసు, తాతా సత్యమూర్తి, గోల్కొండ డేవిడ్, చల్లపల్లి, ఘంటసాల మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

మణిపూర్‌లో అల్లర్లు సష్టించిన దోషులను కఠినంగా శిక్షించాలి: అవుటపల్లి రమేష్ పాల్

ప్రజాశక్తి-గన్నవరం : మణిపూర్‌లో మతం పేరుతో అల్లర్లు సష్టించిన వారిని కఠినంగా శిక్షించాలని క్రౌన్ గ్రోస్పెల్ మినిస్ట్రీస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అవుటపల్లి రమేష్ పాల్ డిమాండ్ చేశారు. గురువారం గన్నవరం మండలం అల్లాపురం గ్రామంలో పాస్టర్ల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వమించారు. ఈ సందర్భంగా రమేష్ పాల్ మాట్లాడుతూ కులాల మధ్య అల్లర్లు ఐతే చర్చిలు, మసీదులు కూల్చటం ఏమిటని ప్రశ్నించారు. తనంతరం గన్నవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు. పాస్టర్లు కె జోసప్ దానియేలు, ఎం సుందరాజు, ఎస్ రాజేష్, జిపి జె విక్టర్ బాబు, కిరణ్ కుమార్, జె రాజేష్ బాబు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం డిపోలో శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 'డయల్ యువర్ డియం'కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ శివాజీ తెలిపారు. గన్నవరం డిపో బస్సులకు సంబంధించి ప్రయాణికులు వారి సలహాలు, సూచనలు, సమస్యలు ఫోన్ నెంబర్ 879099 6090 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధి శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసిపిడిసి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మర్లపాలెం, చిన్న అవుటపల్లి, మేఘన రోడ్డు, వేపగుంట రోడ్డు, కట్టుబడి పాలెం, ముదిరాజుపాలెం ప్రాంతాలలో సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

కొసరాజు వెంకటాద్రికి ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పేద వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన లయన్ కొసరాజు వెంకటాద్రి చౌదరి 69వ జయంతిని లైన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో గురువారం లయన్స్ సేవా భవన్ ఘనంగా నిర్వహించారు. లయన్ కొసరాజు బాపయ్య చౌదరి, లయన్ విజయ దంపతులు వెంకటాద్రి చౌదరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, పెరుమళ్లు, ఫణి గోపాల్, జంగం మోహన్ రావు పాల్గొన్నారు.

చేనేత, కలంకారి కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-పెడన : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెడన సజా నాగేశ్వరావు ఇంటివద్ద గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోరురాజు మాట్లాడుతూ పది రోజులుగా కురుస్తున్నభారీ వర్షాలకు పెడన పట్టణం పరిసర ప్రాంతాల్లోని చేనేత కార్మికులు నివసిస్తున్న కాలనీలు, మగ్గంలలో మోకాల లోతులో నీరు నిలిచిందన్నారు. దీంతో పనులు లేక చేనేతలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే చేనేత కలంకారి కార్మికుల కుటుంబాలకు 25 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వాలన్నారు. అలాగే 2500 రూపాయలు నగదు ఆర్థిక సాయం అందించాలని, కాలనీలోని నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సజా నాగేశ్వరావు ,పంచల రామనరసింహారావు ,వాసా గంగాధర్‌రావు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-పమిడిముక్కల : జగనన్న సురక్ష పథకం కింద ప్రభుత్వం 11 రకాల కుల ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందిస్తోందని తహసీల్దార్ రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని మ్రివాడ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ధపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంపుగడల ఫ్రాన్సిస్, ఉపసర్పంచ్ సూర్యప్రకాష్, మండల అభివద్ధి అధికారి సుధాప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, కార్యదర్శి రమ ణ , ఎంపిటిసి మల్లేశ్వరి, ఈవోపిఆర్‌డి వెంకటేశ్వరరావు, బండి నాగారాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

పొంగుతున్న వాగులు

- పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
- విజయవాడ-హైదరాబాదు వాహనాల మళ్లింపు
- కంచలలో వరదలో చిక్కుకున్న కూలీలు



నందిగామలో జాతీయరహదారిపై ప్రవహిస్తున్న నీరు



నందిగామలోచెరువును తలపిస్తున్న వెంచర్లు



వత్సవాయిలో పొంగిపొర్లుతున్న వాగు

ప్రజాశక్తి-నందిగామ: గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు ఎన్‌టిఆర్ జిల్లాలో పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. మునేరుకు వరద పోటెత్తడంతో వైరా, కట్టెలేరు, మున్నేరుకు ఒక్క సారిగా వరద పెరిగింది. ఐతవరం వద్ద మునేరు వరద ప్రవాహం గురువారం సాయంత్రానికి జాతీయ రహదారిపై చేరింది. దీంతో అప్రమత్తమైన అధికారులు హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను ఐతవరం వద్ద, విజయవాడ వైపు వెళ్లే వాహనాలను కీసర టోల్ గేట్ వద్ద నిలిపివేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన వరంగల్, ఖమ్మంతో పాటు ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు ప్రాంతంలో నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వైరా, కట్టెలేరు, మునేరుకు వరద ప్రవాహం చేరుతుంది. దీంతో నందిగామ మండలం కూడలి, వీరులపాడు మండలం పల్లంపల్లి వద్ద కాజ్ వేపై వరద ప్రవాహం పెరగటంతో రాకపోకలు నిలిచిపోయాయి.

నందిగామ మండలంలోని కంచల గ్రామంలో పది మంది రైతు కూలీలు వరదకు చిక్కుకుపోవడంతో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సౌమ్య వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. వెంటనే ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు సమాచారం అందించి రైతు కూలీలను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎసిపి జనార్ధన్‌నాయుడు, ఎమ్మార్వో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. మున్నేరు ఆయకట్టు పరిధిలో సుమారు 16 వేల ఎకరాల్లో మాగాణి, మెట్ట పంటలు పత్తి, మిర్చి, అపరాలు సాగవుతున్నాయి. మున్నేరు ఉధృతంగా పొంగుతుండటంతో పంటలు నీట మునగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మున్నేరు వాగు పొంగటంతో హైదరాబాద్ వెళ్లే వాహనాలను ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద పోలీస్ అధికారులు మళ్లించారు. మైలవరం, తిరువూరు, ఖమ్మం మీదుగా కోదాడ వెళ్లేందుకు ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద హైదరాబాద్ వెళ్లే వాహనాలను మళ్లిస్తున్నారు. ఇబ్రహీంపట్నం వద్దకు చేరుకున్న డీసీపీ విశాల్ గున్ని, ఏసిపి హనుమంతరావు పోలీస్ అధికారులకు తగు సూచనలను ఇచ్చారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో మున్నేరు, పాలేరు, చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. పాలేరు పరివాహక ప్రాంత గ్రామాలైన గరికపాడు, బలుసుపాడు, అన్నవరం, బుధవాడ గ్రామాల ప్రజలను పోలీసులు, రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు. ఆలేరు ఉధృతంగా ప్రవహించడంతో బ్రిడ్జిపై రాకపోకలు పూర్తిగా రద్దయ్యాయి. చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు బ్రిడ్జిని సందర్శించారు. షేర్ మహమ్మద్ పేట, గౌరవరం, మల్కాపురం, బండిపాలెం తదితర చెరువులు సైతం



నందిగామలో పరిస్థితిని సమీక్షిస్తున్న ఎమ్మెల్సీ, డిసిపి

పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. ఇప్పటికే మండలంలో పత్తి, కంది, పెసర పంటలకు ఈ వర్షం జీవం పోసినట్లైంది. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం కళ్యాణకట్ట వద్ద చిరు వ్యాపారస్తుల సముదాయంలోకి వరద నీరు వచ్చి చేరింది. వరద ఉధతి పరిస్థితిని తహసీల్దార్ కె.లక్ష్మి కళ్యాణి. దేవస్థానం చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జడ్పిటిసి సభ్యురాలు ఓట్ల నాగమణి, ఎస్సై దుర్గాప్రసాద్, వేల్పుల రవికుమార్ పరిశీలించారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయి-కొత్త వేమవరం వెళ్లే రహదారిలో ఉన్న చప్టాపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. పెద మోదుగుపల్లి వాగు పొంగి ప్రవహిస్తుంది. కన్నెవేడు, రామచంద్రపురం, మంగోల్లు, మక్కపేట, సింగవరం, కన్నివేడు, ఇందుకుపల్లి తదితర గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమం అయ్యాయి. మండలంలోని లింగాల బ్రిడ్జిపై రాకపోకలు నిలిచిపోయాయి. పోలంపల్లి రాజీవ్ గాంధీ మునేటి డ్యాంకు వరద నీరు చేరుతుంది. చిల్లకల్లు- వైరా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. లింగాల చిట్యాల వైపు వాహనాలు రాకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్యు, తాసిల్దార్ వైకుంఠరావు మునేటి పరివాహక ప్రాంతాలైన కన్నెవేడు, చిట్యాల, ఇందుకుపల్లి, సింగవరం, లింగాల, గంగవల్లి గ్రామాలను పరిశీలించారు.

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులను ఎసిపి రమేష్ గురువారం పరిశీలించారు. అక్కపాలెం రహదారిలో ప్రవహిస్తున్న మల్లమ్మ చెరువు, కనుకుల చెరువు వరద ఉధృతిని అయన పరిశీలించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఐ భీమరాజును ఆదేశించారు.

విస్తృతంగా మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనం పెంపుదలకు వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ట్నం(రూ) మండల వ్యాప్తంగా విస్తతంగా మొక్కలను విరివిగా నాటాల్సిన అవసరం ఉంది అని మండల అభివద్ధి అధికారి రామకష్ణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కాలుష్య నియంత్రణకై శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.ఇందుకోసం సమీపంలో ఉన్న మూలపాడు నర్సరీ నుండి కావలసిన మొక్కలను తెచ్చుకొని నాటవలిసిందిగా కోరారు.మొక్కలు నాటడం ఒక రోజుతో సరిపెట్టకుండా వాటి సంరక్షణ బాధ్యతను అందరు తీసుకోవాల్సిందిగా కోరారు.

కొండపల్లిలో 'మహాశక్తి'

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు తెలుగు మహిళలు కొండపల్లి పురపాలకలోని 29వ వార్డు పుట్లమ్మ గట్టు వద్ద మహాశక్తి కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా భవిష్యత్తుకు గ్యారెంటీ లోని సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ధరణికోట విజయలక్ష్మి ,అంకేం ఇందిరా ప్రియదర్శిని, కరిమికొండ శ్రీ లక్ష్మీ ,చనుమోలు పద్మావతీ, జడిపిటి మహాలక్ష్మి,కామరుషి నాగశ్రీ, చినుకూని విజయ, కోనేరు కొండలు, ముద్దంగుల సాంబమూర్తి,చుట్టుకుదురు శ్రీనివాసరావు,మైల సైదులు, చట్టుకుదురు వాసు, బాడిస నాగరాజు, డొడ్డాకుల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి ప్రకాష్, నిమ్మల రామాంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

జెఎస్ఆర్ 102 శాతం వృద్ధి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జెఎస్ఆర్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో రేంజ్ రోవర్ స్పోర్ట్స్ వాహనాల అమ్మకాల్లో మంచి వృద్ధిని 102 శాతం సాధించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అంబా రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. తొలి త్రైమాసికంలో రెట్టింపు అమ్మకాలను జరిపినట్లు తెలిపారు. ఆధునిక లగ్జరీ వాహనాల విక్రయాలలో తమ సంస్థ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. రేంజ్ రోవర్, న్యూ రేంజ్ రోవర్ స్పోర్ట్స్ వాహనాల పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారని ఇప్పటికే 88 శాతం ఆర్డర్లు బుక్ చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో బుకింగ్ శాతం మరింతగా పెరగనుందని తెలిపారు.

ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా గురువారం ఆంజనేయ వాగు సెంటర్లోని శ్రీ విగ్నేష్ డిజిటల్ స్టూడియో దగ్గర అబ్దుల్ కలాం సేవాసమితి వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతరత్న పద్మశ్రీ డాక్టర్ అబ్దుల్ కలాం సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ వేముల వెంకట్రావు ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు ఎన్‌వి.రావు, నల్లాని సూర్యారావు, ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ, రాజగిరి సోమేశ్వరావు, బలివాడ శివకుమార్ పట్నాయక్, పుప్పాల ఏడుకొండలరావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని కోదాడ రోడ్డులో ఉన్న డాక్టర్ ఎపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొమ్మల ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు బద్దు నాయక్, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు మాహికల్, ఎక్బైడ్ భాషా, సైదా, కాజా, పెంట శ్రీను పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పట్టణంలోని శ్రీకరం ఫంక్షన్ హాల్‌లో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని కాకాని నగర్‌లో తంగిరాల సౌమ్య కలాంకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షేక్ ఆజాద్, తుపాకుల ప్రభాకర్, పార్స్ నియోజకవర్గ అధ్యక్షులు యారగొర్ల రామారావు, విశ్రాంత ఉపాధ్యాయులు కొంగర దుర్గాప్రసాద్, సమాచార ఐక్యవేదిక అధ్యక్షులు కూరగంటి హనుమంతరావు, గవర్నమెంట్ ప్రెస్ శరత్, చందు నల్లగొర్ల వెంకటేశ్వరరావు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.





నందిగామలో...

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయిలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు రన్ హుస్సేన్, టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ మొయిద్దీన్, దర్గా కమిటీ అధ్యక్షులు కాజా, షాదిఖానా కమిటీ ప్రెసిడెంట్ బాష, ఫిరోజ్ ఖాన్, టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్, మునిసిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నీట మునిగిన నారుమళ్ళను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా నీట మునిగిన వర్రీ పొలాలను సిపిఎం పార్టీ నాయకులు గురువారం రైతులతో కలిసి పరిశీలించారు. మచిలీపట్నం – చల్లపల్లి జాతీయ రహదారి పై పగులగండి వద్ద గుండేరు డ్రైన్ పై ఉన్న పాత వంతెన నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. వంతెన లోతట్టులో ఉండటం, దానికి అడ్డుగా డ్రైన్ నిండా గుర్రపు డెక్క నిండుకోవటంతో ఈ ప్రభావం ఎగువ ప్రాంతంలో ఉన్న పంట పొలాలపై పడడాన్ని పరిశీలించారు. పాత వంతెనను తొలగించాలని రైతులు స్పందన కార్యక్రమంలో 25 రోజుల క్రితం అర్జీ సమర్పించినా అధికారులు చర్యలు తీసుకోకపోవటంతో పొలాలు నీటమునిగాయని వారు తెలిపారు. అనంతరం పోషడం రోడ్లో నీట ముడిగిన నారుమళ్లను పరిశీలించి నీరు వెంటనే తగ్గకపోతే నారుమల్లు కుళ్ళిపోతాయని దీనివల్ల రైతులు మళ్లీ నారుమలు పోసుకుని నాట్లు వేసుకోవడానికి నెల రోజులు సమయం పడుతుందని అన్నారు. రైతుకు పది నుంచి పదిహేను వేల రూపాయల వరకు అదనంగా ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. అనంతరం అచ్చంపాలెం కొడాలి మధ్య గుండెలు మురుగు కాలువ కట్ట దాదాపు 50 మీటర్ల వరకు తెగిపోవడంతో నీటి వరద ప్రవాహం నాట్లు వేసిన పొలాలపై పడి అచ్చంపాలెం, తెలుగురావుపాలెం, కొడాలి గ్రామాలలో దాదాపు రెండువేల ఎకరాల వరకు మునగగా ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కష్ణా జిల్లా రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ డ్రైనేజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల అన్ని చిన్న పెద్ద డ్రైనేజీల్లోనూ గుర్రపు డెక్క తూటి కాడ పేరుకుపోవడంతో వర్షపు నీరు పోయే పరిస్థితి లేక డ్రైన్లు ఎగదన్నడంతో వేల ఎకరాల్లో ఎదజల్లిన వర్రీ, నాట్లు వేసిన వర్రీ పంట, నాట్లు వేయడం కోసం సిద్ధం చేసుకున్న నారుమల్లు పూర్తిగా కుళ్లిపోయాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన డ్రైన్లు పుడికలు తీయించి కట్టలు తెగిన చోట మరమ్మత్తులు చేయించి నష్టపోయిన రైతులకు వెంటనే వరి విత్తనాలు పంపిణీ చేయాలని ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, ఘంటసాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం చల్లపల్లి మండల అధ్యక్షులు మేడేపల్లి వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకులు బొందలపాటి వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బల్ల వెంకటేశ్వరరావు, రైతులు కోరుమిల్లి శ్రీనివాసరావు, మోతుకూరి నాగరాజు, పడమట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి తదితరులు

నీటమునిగిన పొలాల పరిశీలన

ప్రజాశక్తి – గుడివాడ : గుడివాడ రూరల్ మండల పరిధిలో గత నాలుగు రోజుల నుంచి భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా నీట మునిగిన వరి పొలాలను తెలుగు రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లగుల్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డిలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఇరిగేషన్, డ్రైనేజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల అన్ని చిన్న పెద్ద డ్రైనేజీల్లో ప్లాస్టిక్ , చెత్త , గుర్రపు డెక్క తూడు, కాడ పేరుకుపోవడంతో వర్షపు నీరు పోయే పరిస్థితి లేక డ్రైన్లు ఎగదన్నడంతో వేల ఎకరాల్లో ఎదజల్లిన వరి, నాట్లు వేసిన వరి పంట, నాట్లు వేయడం కోసం సిద్ధం చేసుకున్న నారుమళ్ళు పూర్తిగా కుళ్లిపోయాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన డ్రైన్లు పూడికలు తీయించి నష్టపోయిన రైతులకు వెంటనే వరి విత్తనాలు, రూ.10000లు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు కైలా అమరేంద్ర బాబు, గూడపాటి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోడూరు-రామకృష్ణాపురం రహదారి నిర్మించాలని నిరసన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు–రామకష్ణాపురం ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలని కోడూరు మండల టిడిపి నేతలు గురువారం రామకష్ణాపురం రహదారిపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రోడ్డు పూర్తిగా పాడవుట రామకష్ణాపురం పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాలు ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కూడా కోడూరు మండల కేంద్రానికి వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వైసిపి నాయకులు అధిక బరువు గల టిప్పర్లతో బసకా ,మట్టి అక్రమ రవాణా చేయుట కారణంగానే ఈ రోడ్డు అధ్వానంగా మారిందన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు దిగువు ప్రాంత గ్రామాల ప్రజల అవస్థలను గుర్తించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మద్దూరి కాంతారావు, కూరాకుల ప్రసాద్, దేవనబోయిన వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు, గుడిసేవ సూర్య నారాయణ, ఉప్పాల పోతురాజు, బొడ్డు వెంకన్న పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో సిపిఎం బృందం పర్యటన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో ప్రధాన పంట అయినటు వంటి వరి తుఫాన్ కారణంగా అధిక వర్షాలతో పూర్తిగా దెబ్బ తిన్నదని, దాదాపు ప్రతి గ్రామంలో కూడా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఎక్కువగా నష్టం జరిగిందని సిపిఎం బాబులపాడు మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ముంపు పొలాలను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ... అధిక వర్షాలు వలన రైతాంగం ఇప్పటికే 12 నుంచి 14000 వరకు నష్టపోయి ఉన్నారని, అదే విధంగా నారు ముళ్ళు దెబ్బతిన్న రైతులు విత్తనాలు లేక కొనలేని పరిస్థితిలో కొట్టుమిట్లు ఆడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ పర్యటనలో సిపిఎం కష్ణాజిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు తోట సాంబశివరావు, మండల కమిటీ సభ్యులు కోరం రవికుమార్ పాల్గొన్నారు.

అలాగే గన్నవరం మండలంలోని ముస్తాబాద్ గ్రామంలో 200 ఎకరాల వరి నీట మునిగిందని సిపిఎం జిల్లా నాయకులు కల్లం వెంకటేశ్వరరావు తెలిపారు. జగనన్న కాలనీలో రోడ్లు వేయడం వల్ల డ్రైనేజీలు పూడిపోయాయని దీంతో వర్షం నీరు పొంగి పొలాలను ముంచేసిందని చెప్పారు. అందువల్ల ప్రభుత్వం ముంపు వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కైలే ఏసుదాసు,దాసి బాబురావు కల్లం రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లోని మలపరాజుగూడెం, తుమ్మడి, ఆముదాల పల్లి, ముల్లపర్రు, నాగేశ్వరావుపేట, నీలిపూడి, మునుపిడి, కొమలపూడి, సేతనపల్లి, ఎండపల్లి గ్రామాలలో వేలాది ఎకరాల్లో నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇప్పటిదాకా పది వేల రూపాయల నుంచి 12 వేల రూపాయలు వరకు నష్టపోయారన్నారు. డ్రైన్లు వేసవికాలం తవ్వినట్లయితే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు, బంటుమిల్లి రైతు కార్యదర్శి లంకదాసుల అజయ్‌ఘోష్, మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లాటి శ్రీనివాసరావు, దోసనపూడి రామయ్య, చిల్లర కిషోర్, దూసనపూడి రామారావు, పుప్పాల గని, రాజీనాల రాంబాబు, దూసరపూడి మద్ది రామారావు, మండా వీరబాబు, అల్లాడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు **ప్రజాశక్తి-ఉయ్యూరు :** వరద ముప్పుకు గురైన రైతన్నను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కే. శివనాగేంద్ర అన్నారు. గురువారం ఉయ్యూరు మండలం వీరవల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన వరి పంటల సాగులను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలన చేశారు.ఈ సందర్భంగా శివ నాగేంద్రం మాట్లాడుతూ చంద్రయ్య మురుగు కాలవ పొంగి నాటువేసిన వరి పొలాల్లో చేరుకోవడంతో వరి పొలాలన్నీ నీటితో మునిగిపోయాయన్నారు. అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం అంచనా వేసి సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి రాజేష్, సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే ఇస్మాయిల్, నెమ్మది గోపాల్, రైతులు రవీంద్ర కష్ణ, మోహన్ కోటేశ్వరావు, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** అధికారుల నిర్లక్ష్యం వలన ప్రతిసారి రైతు నష్టపోతున్నారని సిపిఎం పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోకొత్త గురువారంకొత్త మాజేరులో సిపిఎం పార్టీ నేతలు పర్యటించి ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం గుర్రపు డెక్క వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, కష్ణా జిల్లా రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుమేడేపల్లి వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకులు మందలపాటి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు గళ్లా వెంకటేశ్వరరావు, రైతులు సుదగాని నాగమల్లేశ్వరరావు, ఆరేపల్లి నాగ మల్లేశ్వరరావు, వేముల నాగేశ్వరరావు, చెన్ను సుబ్బయ్య, యార్లగడ్డ సుబ్రహ్మణ్యం, వేములబుజ్జి పాల్గొన్నారు.



బంటుమిల్లిలో...




చల్లపల్లిలో...



ఉయ్యూరులో...



గన్నవరంలో...



డ్రెయిన్లలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కొద్దిరోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని వడ్లమ న్నాడు, కవుతరం గ్రామాల్లో పలు డ్రెయిన్లలో మురికి నీరు నిలిచిపోయి గ్రామస్తులు ఇబ్బందులు పడటంతో పంచాయతీల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఇంచార్జ్ ఇ ఓపిఆర్‌డి సి హెచ్ ఉమామహేశ్వరరావు లు ప్రత్యేక బృందాన్ని, జెసిబి ఏర్పాటు చేసి దగ్గరుండి పూడికతీత పనులు చేపట్టి క్లియరెన్స్ చేశారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు బ్లీచింగ్, తదితర చర్యలుతో శుభ్రపరిచినట్లు తెలిపారు.

గుర్రపుడెక్క తొలగింపు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో వందలాది ఎకరాల్లో ముంపునకు గురైన పంట పొలాలను టిడిపి పార్టీ నాయకులు పెనిగండ్ల రాము గురువారం పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన డ్రెయిన్లలో పూడికతీత, గుర్రపు డెక్క తొలగింపు పనులను చేపట్టారు. వడ్లమన్నాడు ట్రైన్ మొండి కాలువ ఆయకట్టు ముంపు సమస్య పరిష్కారానికి ఆయన సొంత నిధులతో మూడు ప్రాంతాల్లో మూడు ప్రోక్లైన్లు ఏర్పాటు చేసి డ్రెయిన్లలో పూడికతీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరపున సన్న చిన్న కారు రైతులకు అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి

- కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు



చెక్కు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కష్ణా మిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం పరిధిలో పెడన మండలం నందిగామ సంఘం నందు పాలుపోస్తున్న పాల ఉత్పత్తిదారుడు కాగిత యశోద కష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. అతను తన పశువుకు గోపాల రక్ష ఇన్సూరెన్స్ చేయించినందున వారికి కష్ణా మిల్క్ యూనియన్ వారి ద్వారా లక్ష రూపాయల చెక్కును అతని భార్య కాగిత మమత కు గుడ్లవల్లేరు పాలసీతల కేంద్రం వద్ద చలసాని ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు ప్రతి నాలుగు మాసములకు 10 శాతం చొప్పున బోనస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్షీర బంధు, కళ్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశు వైద్య శిబిరాలు, జలగ మందు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ను జిల్లా పాలక వర్గసభ్యులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు, అర్జా వెంకట నగేష్ గ, ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకూరి వెంకటేశ్వరరావు, గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ సంఘానికి ఒలింపిక్ గుర్తింపు

ప్రజాశక్తి-గన్నవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు కష్ణ, కార్యదర్శి సత్యనారాయణ రాజు సంఘానికి భారత ఒలింపిక్ సంఘం గుర్తించటం పట్ల కష్ణా జిల్లా హ్యాండ్ బాల్ సంఘం హర్షం ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో అధ్యక్షులు తిరివీధి వెంకయ్య , కార్యదర్శి సుబ్రహ్మణ్యం కోశాధికారి డి. శర్వాణి లు అభినందనలు తెలిపారు. ఉత్తమ హ్యాండ్ బాల్ క్రీడాకారులను తీర్చి దిద్దిజాతికి అందించే కార్యక్రమంలో కష్ణ, సత్యనారాయణరాజుతో కలసి ముందుకు సాగుతామని వెంకయ్య సుబ్రహ్మణ్యం శర్వాణిలు తెలిపారు. ఇప్పటివరకు హ్యాండ్ బాల్ క్రీడా సంఘం లో ఉన్న అపోహ తొలగి పోయిందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

ఎసిబి వలలో ఉయ్యూరు విఆర్‌ఒ



ప్రజాశక్తి - ఉయ్యూరు : ప్రోపర్టీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.2 వేలు లంచం తీసుకుంటూ గురువారం ఉయ్యూరులోని వార్డు సచివాలయ విఆర్‌ఒ మహ్మద్ అఖీల్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. ఎసిబి ఎఎస్‌పి స్నేహిత తెలిపిన వివరాల ప్రకారం....ఉయ్యూరు నగర పంచాయతీ 13, 14 వార్డులకు సంబంధించిన 7వ సచివాలయ విఆర్‌ఒ మహ్మద్ అఖీల్‌ను కొద్ది రోజులక్రితం కె.అనిల్ కుమార్‌కు అవసరమైన ఫ్యామిలీ మెంబర్స్, ఆదాయం, ప్రోపర్టీ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు రూ.30 వేలు లంచంగా డిమాండ్ చేశాడు. ఈక్రమంలో ముందుగా రూ.5 వేలు లంచంగా తీసుకుని ఆదాయం, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు మంజూరు చేశాడు. ఆ తర్వాత ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని తిరుగుతుంటే మిగిలిన డబ్బులు ఇవ్వాలని పట్టుబట్టాడు. అంతఇవ్వలేనని అనిల్ కుమార్ చెప్పడంతో ప్రస్తుతానికి రూ.2వేలు ఇవ్వాలని చెప్పడంతో, విసిగిపోయిన అనిల్ కుమార్ ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈక్రమంలో అనిల్ కుమార్ నుండి రూ.2వేలు లంచంగా తీసుకుంటుండగా అఖిల్‌ను ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి దాడుల్లో డిఎస్‌పి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

చీటీల పేరుతో మోసపోయిన వారికి న్యాయం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : భాను నగర్‌లో మోసపోయి, కోట్లాది రూపాయలు పోగొట్టుకున్న బాధితులకు న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రేక్షక పాత్ర విడనాడి, బాధితులను ఆదుకోవాలన్నారు. భానునగర్ బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఈ వ్యవహారంలో పేదలు, దిగువ మధ్యతరగతి వారు చీటీలు, అప్పుల పేరుతో కోట్లాది రూపాయలు రూపాయలు నష్టపోయారన్నారు. బాధితులకు కాకుండా మోసం చేసిన వారికి పోలీసులు రక్షణ కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు ఎగనామం పెట్టిన చీటీల నిర్వాహకులకు అధికారపక్షంలోని కొందరు పెద్దల అండ ఉందనే భావన బాధితుల్లో ఉందన్నారు. బాధితులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు మౌనం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసి తన నిజాయితీని రుజువు చేసుకోవాలన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో సిపిఎం నేతలు కే.దుర్గారావు, పి.కష్ణమూర్తి, వై.సుబ్బారావు, ఎస్కే.ఆషా తదితరులు ఉన్నారు.

నేడు నగరంలో సీఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : విజయవాడ ఏ కన్వెన్షన్‌లో శుక్రవారం ఫిష్ ఆంధ్రాలో భాగంగా సీఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించనున్నారు. ఈనెల 30వ తేదీ వరకూ ఈ ఫెస్టివల్ జరుగుతుంది. భూమి ఆర్గానికి సంస్థ భాగస్వామ్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఫెస్టివల్‌కు రూ.690 ఎంట్రీ రుసుంగా నిర్ణయించారు. ఈ టికెట్‌పై అన్‌లిమిటెడ్ ఫుడ్‌ను భుజించొచ్చని అధికారులు తెలిపారు. దీనిలో సుమారు 15 నుంచి 20 రకాల ఫిష్ ఫుడ్ వెరైటీలను అందుబాటులోకి ఉంచుతారు. చేపల వినియోగంపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు.





పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

ఎన్‌టిఆర్, కృష్ణా కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : ప్రతిభ కలిగిన ప్రతి పేద విద్యార్థి ప్రపంచంలోనే టాప్ యూనివర్సిటీల్లో చదవాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన విధానమని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. ప్రతిభా ఉండి పేదరికం కారణంగా చదువుకోలేని విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యా దీవెన అండగా నిలుస్తుందన్నారు. ఈపథకం కింద అర్హులైన విద్యార్థులకు మొదటి, రెండో విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి విద్యార్థుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఈకార్యక్రమాన్ని విజయవాడ, మచిలీపట్నం కలెక్టరేట్లలోని వీడియా కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆయా జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులైన విద్యార్థులు ప్రత్యేక ప్రసారం ద్వారా వీక్షించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో మొదటి విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందిన 31 మంది విద్యార్థులకు రెండో విడత కింద 4 కోట్లా 92 లక్షల 34 వేల రూపాయలు, మరో 9 మంది విద్యార్థులకు మొదటి విడత కింద కోటీ 42 లక్షల ఒక వెయ్యి 554 రూపాయల చెక్కును విద్యార్థులకు కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యుల వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు అందజేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ విదేశీ విద్యకు ఆర్థిక సహాయంతోపాటు విమాన, వీసా ఛార్జీలను సైతం విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఇంకా డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, గౌడ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శివరామకష్ణ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, బట్రాజు కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలి దేవి, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కోఠారి, గ్రంధాలయ సంస్థ వైస్ చైర్మన్ జమల పూర్ణమ్మ, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.విజయభారతి, గిరిజయ సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ పాల్గొన్నారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, ముడా చైర్పర్సన్ బొర్ర నాగలక్ష్మి దుర్గ భవానీ, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబు, జిల్లా బిసి సంక్షేమాధికారి శ్రీనివాసరావు పాల్గొని గత ఏడాది లబ్ధిదారులైన 19 మంది విద్యార్థులకు రెండో విడత రూ.2,29,65,000తోపాటు 2023-24లో 10 మంది విద్యార్థులకు మొదటి విడత రూ.1,68,42,000 కలిపి మొత్తం 29 మంది విద్యార్థులకు రూ.3,98,07,000 విడుదల చేస్తూ నమూనా చెక్కును పంపిణీ చేశారు.

నూతన సిజె ఠాకూర్‌కు ఘన స్వాగతం



ప్రజాశక్తి - గన్నవరం : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయ మూర్తిగా నియమితులైన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గురువారం హైదరాబాదు నుండి గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి, రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శేష సాయి, జస్టిస్ దుర్గాప్రసాద్, రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, అదనపు డిజిపి స్.బి. బాగ్చీ, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్‌పి పి.జాషువా, రాష్ట్ర ప్రోటోకాల్ అధికారి బాలసుబ్రమణ్యం, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్.కె.రెడ్డి ఘన స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం జస్టిస్ ధీరజ్‌సింగ్ రోడ్డు మార్గాన విజయవాడ క్యాంప్ రెసిడెన్సి మున్సిపల్ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు.

అబ్దుల్ కలాం సేవలు నిరపమానం

సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు


ప్రజాశక్తి - విజయవాడ : 'భారతరత్న' పురస్కారాన్ని అబ్దుల్ కలాంకు ఇచ్చి దేశం తనను తాను గౌరవించుకుందని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. ఫిలాంత్రఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాలులో జరిగిన



ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు శాంత కుమార్, సిఆర్ మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్, భీమవరంకు చెందిన శ్రీ చెరుకువాడ రంగ సాయి, శ్రీ శ్రీ అంతర్జాతీయ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఫిలాంత్రఫిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రాజా పాల్గొన్నారు. వివిధ జిల్లాలకు చెందిన పలు రంగాల్లో విశేష సేవలనందించిన అవార్డు గ్రహీతలు ఈ కార్యక్రంలో పాల్గొన్నారు.

విజయవాడ కెవిలో నూతన విద్యావిధానం వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : కంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడేళ్ళుగా కొనసాగుతున్న నూతన విద్యా విధానం (నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ)-2020పై గురువారం విజయవాడలోని కేంద్రీయ విద్యాలయం-1లో మూడో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా సీబీఎస్సీ ప్రతినిధి మీనో జోషి, రీజినల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న శేఖర్ చంద్ర, కేంద్రీయ విద్యాలయం-1 ప్రిన్సిపాల్ ఎం.వి.రావు, కేంద్రీయ విద్యాలయం-2 ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ఎస్ఎస్ఆర్ కృష్ణ, జవహర్ నవోదయ ప్రతినిధి కష్ణ, సిద్ధార్థ ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య, అడ్కిన్సన్, ఎకెటిపిఎం, టివిఆర్ దుర్గాపురం ప్రిన్సిపాల్స్, విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

'కార్పొరేట్'కు ధీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో సేవలు

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. నగరంలోని పాత ప్రభుత్వాస్పత్రిలో నవజాత శిశు చికిత్సలో భాగంగా రూ.4.28 కోట్లతో ఏర్పాటు చేసిన స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సియు), నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యునిట్ (ఎన్ఐసియు) ప్రత్యేక విభాగాలను గురువారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి రజని మాట్లాడుతూ పాత ప్రభుత్వ ఆసుపత్రులోని మెటర్నటీ విభాగంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న 250 పడకలకు అదనంగా 40 పడకల నవజాత శిశు చికిత్స విభాగం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. దీనిద్వారా ఎన్‌టిఆర్ జిల్లాతోపాటు కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లా వాసులకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. తక్కువ బరువు, కామెర్లు వంటి అనారోగ్య కారణాలతో అప్పుడే పుట్టిన శిశువులకు అత్యవసర విభాగం అవసరాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రూ.5.53 కోట్ల వ్యయంతో దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈవిభాగానికి అవసరమైన వైద్యులు, సహాయక సిబ్బంది, ల్యాబ్‌ను పూర్తి స్థాయిలో సమకూర్చినట్లు తెలిపారు. ఆసుపత్రి పరిధిలో యంసిహెచ్ బ్లాక్ నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందన్నారు. కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ విభాగాన్ని నాడు-నేడు పనుల ద్వారా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాజీవ్‌నగర్ ఆసుపత్రిలో 50 పడకలు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మార్చురీ విభాగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రిని కోరారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ మూడు నెలలో స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సియు), నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసియు) ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుని నిధులు మంజూరు చేసి ప్రారంభించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డివి ఎస్ఎల్ నరసింహా, డైరెక్టర్ వి.రామిరెడ్డి, కమిషనర్ ఏపి వివిపి ఎస్ వెంకటేశ్వర్, సిద్ధార్థ వెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డి.వెంకటేష్ పాల్గొన్నారు.

కోడూరు - అవనిగడ్డ రోడ్డును నిర్మించాలి

సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ రహదారిని తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.రవి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి నాగేశ్వకరావు, సిపిఎం నాయకులు బండి ఆది శేషు, బెజవాడ నాగేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, పోలాబత్తిన మోహనరావు, కె. తాతయ్య, వేణు పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మొక్కల పెంపకం, వర్షాలు- పంట నష్టం, పేదలందరికీ ఇళ్లు, పీఎం కిసాన్, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణలో బాగంగా పచ్చదనం పెంపుదలకు జిల్లా వ్యాప్తంగా విస్తతంగా మొక్కలను విరివిగా నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 28వ తేదీ శుక్రవారం జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఇందుకోసం సమీపంలోని నర్సరీల నుండి కావలసిన మొక్కలను తెచ్చుకొని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని డ్రైన్‌లలో పూడికలు తొలగించే పనిని ఏ కాంట్రాక్టర్లకు అప్పగించారు.. ఏ డ్రైన్ల వద్ద ఏ పంట పొలాలు మునిగాయో వాటి వివరాలను తక్షణమే అందజేయాలని జలవనరుల శాఖ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికన్ఫరెన్స్లో డిఎఫ్ఓ రాజశేఖర్, డీఈవో తెహర సుల్తానా, జిల్లా ఉద్యాన అధికారి జె జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డ్రైనేజి శాఖ ఈఈ విజయలక్ష్మి, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం పెంచుకోవాలి : కలెక్టర్

కృష్ణాజిల్లాలో చాలాచోట్ల భూముల ధరలు ప్రభుత్వం నిర్దేశిత రేటుకు మార్కెట్ రేటుకు, 40 నుంచి 50 శాతం వ్యత్యాసం పలుకు తుందని, అంత భారీ రేట్లు పలుకుతున్నప్పుడు ఆదాయం ఎందుకు పెంచుకోకూడదంటూ కలెక్టర్ పి రాజాబాబు స్టాంఫ్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ప్రశ్నించారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన రిజిస్ట్రేషన్ శాఖ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

వందలాది ఎకరాల్లో వరి మునక



నీట మునిగిన వరి పొలాలు

ప్రజాశక్తి-గన్నవరం : తుఫాను కారణంగా నాలుగు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో గన్నవరం నియోజకవర్గంలో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగి రెండు కోట్ల రూపాయల పంట నష్టం వాటిల్లింది. గన్నవరం మండలంలో 200 ఎకరాల్లో వరి నీట మునిగింది. ఉంగుటూరు మండలంలో వెయ్యి ఎకరాల నుండి 1500 ఎకరాల్లో వరి నీట మునిగినట్టు రైతులు చెబుతున్నారు. బాపులపాడు మండలంలో 300 ఎకరాల్లో వరి దెబ్బతింది. ముస్తాబాద, సూరంపల్లి, కొయ్యగూరపాడు, ఉంగుటూరు, గారపాడు, వెల్దిపాడు, లంకపల్లి, ఆరుగులను, సిరివాడ, దంటకుంట్ల, ఓగిరాల తదితర గ్రామాల్లో వరి పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. మోకాలు లోతు నీళ్లలో వరి రోజుల తరబడి ఉండిపోయింది. దీంతో వరి పైరు కూలిపోయి పనికిరాకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏ ప్రయాసలకు వచ్చి నాటు వేసే కార్యక్రమం పూర్తి చేశారు. కొంతమంది వెదజల్లారు. వరి పైరు పెరుగున్న తరుణంలో వర్షాలు రావడంతో పూర్తిగా నష్టం జరిగిందని రైతులు చెబుతున్నారు. నీరంతా పొలాల నుంచి కిందకు వెళ్లిపోవడానికి మరో నాలుగు రోజులు పడుతుందని, ఈలోగా మళ్లీ వర్షాలు కురిస్తే తిరిగి ఇంకోసారి నోట్లు వేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. అయితే నార్లు పోసుకోవడానికి రైతుల దగ్గర ధాన్యం విత్తనాలు లేవు. మరోవైపు పెట్టుబడి పెట్టేందుకు డబ్బులు లేని పరిస్థితి ఏర్పడింది. ఎకరానికి సుమారుగా పదివేల రూపాయలు ఖర్చు పెట్టామని, మళ్లీ మరో 10 వేల రూపాయలు ఖర్చుపెట్టి సాగు చేయడం తమ వల్ల కాదని రైతులు కన్నీరు పెడుతున్నారు. కౌలు రైతుల బాధ వర్ణాతీతంగా ఉంది. ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి వ్యవసాయ అధికారులను గ్రామాల్లోకి పంపించి నీట మునిగిన వరి పొలాలను నమోదు చేయించాలని, నష్టపరిహారం ఇవ్వడంతో పాటు వరి విత్తనాలు, ఎరువులు చదముగా పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే ఆదుకోవాల్సిన అవసరం ఏర్పడిందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఏసుదాసు స్పష్టం చేశారు. మరోవైపు పల్లపు ప్రాంతాల్లో ఉన్న పొలాల్లో నీరు నిలిచిపోయి వారికి తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. అదేవిధంగా కూరగాయ తోటలు, వేరుశనగ, పత్తి చేలకు నష్టం కలిగింది.

ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు దుస్థితి : రావి

ప్రజాశక్తి - గుడివాడ : అకాల వర్షాలకు నందివాడ మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను రైతులతో కలసి గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. నందివాడ మండలంలోని పెద్ద లింగాల, చిన్న లింగాల, చేదుర్తిపాడు, వృద్ధుల మేరక ,అరిపిరాల గ్రామాలలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు దుస్థితి వచ్చిందని, ఇటువంటి పరిస్థితులలో స్థానిక శాసనసభ్యుడు ఇంత విపత్తు వచ్చినా కనీసం పట్టించుకోకుండా ఉండడం దారుణమని విమర్శించారు. నష్టపోయిన ప్రతి రైతుకి ఎకరానికి 15000 రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆపదలోని రైతాంగానికి అందరూ అండగా నిలవాలని, రైతుకి ఏ అవసరం వచ్చిన వెంటనే స్పందించడానికి తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో నందివాడ మండల పార్టీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి నంబూరు రాకేష్, సీనియర్ నాయకులు కాకరాల సురేష్, తాతినేని మురళి, కగ్గా రామారావు , దాసం చిన్న రాంబాబు, ఆత్కూరు వెంకటరమణ, కుంతం రాజు, పంద్రాజు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ముంపు పొలాలను పరిశీలించిన ఎంఎల్ఏలు



ఘంటసాలలో పొలాలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు



రైతులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం అచ్చంపాలెంలో భారీ వర్షాల కారణంగా గుండేరు వాగు కట్ట తెగడంతో నీట మునిగిన పంట పొలాలను గురువారం స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల ఏఎంసీ ఛైర్మన్ వేమూరు వెంకటరావు, తెలుగు రావు పాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నీట మునిగిన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని మోపర్రు, వింజనంపాడు, వెంట్రప్రగడ, వానపాముల, పెదపారుపూడి, యలమర్రు తదితర గ్రామాలలో నీట మునిగిన వరి నాటిన పొలాలను ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మోపర్రులో వన్నేరు, బుడమేరు కాలువలలో వర్షాలకు భారీగా నీరు చేరడంతో గుర్రపు డెక్క అడ్డంగా ఉండి నీరు దిగువకు వెళ్లకుండా పొలాలలోని కి వెళ్లి నాటు వేసిన పొలాలను నీట మునిగిన విషయం తెలుసుకున్న ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన గుర్రపు డెక్కను తొలగించి, వర్షపు నీరు దిగువకు వెళ్లే మార్గం చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు తగు చర్యలు చేపట్టారని మాపర్రు గ్రామ సర్పంచ్ జూపల్లి రాజేశ్వరి, వైసిపి సీనియర్ నాయకుడు జూపల్లి వెంకటరావు తెలిపారు. **ప్రజాశక్తి-పెడన :** పెడల మండలం పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ లో అకాల వర్షాల కారణంగా నీట ములిగిన పంటపొలాలను పెడన నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కాగిత కష్ణ ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమం లో.పెడన మండలం అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్, కార్యదర్శి శీరం ప్రసాద్, జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్,పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీరామ్మూర్తి, కాగిత వాసు,పొలాగని రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** మోపిదేవి మండలం వెంకటాపురం పంచాయతీ శివారు రామయ్య గండి వద్ద ఇటీవలకురిసిన వర్షాలకు మునిగిన పంట పొలాలను టిడిపి నేతలు గురువారం పరిశీలించారు. రామయ్య గండి వద్ద మురుగు డ్రైన్ లో పూడికతీత తీయకపోవడం వలన సుమారు 25 వందల ఎకరాలు నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వేసవికాలంలో రామయ్య గండి నుండి మంగలి వాని సింకు వరకు వెళ్లే డ్రైన్ లో పూడికతీత తొలగించి నట్లయితే పంటలు మునిగేవి కాదని ఆరోపించారు. కేవలం ప్రభుత్వం నిర్లక్ష్యంతో అధికారులు డ్రైన్లో తూటు కాడ తొలగించక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి పరిస్థితి వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నడకుదిటి జనార్ధన్‌రావు, సి డి సి ఛైర్మన్ రావి నాగేశ్వరరావు, తెలుగు యువత జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి రావిరత్నగిరి, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్ కుమార్, మోపిదేవి గ్రామ పార్టీ అధ్యక్షుడు కావూరి రామకష్ణ తదితరులు ఉన్నారు.

ముంపుకు గురైన పొలాలను మండలి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం అచ్చంపాలెం వద్ద గుండేరు కట్ట తెగి నీటి ముంపులో ఉన్న వర్రీ పొలాలను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, టీడీపీ నాయకులు రైతులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మండలి వెంకటరామ్, ఘంటసాల టిడిపి మండల కార్యదర్శి తుమ్మల చౌదరి బాబు, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి, వెంకట రామకష్ణ, అచ్చంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దిరీశం వెంకటరావు, అయినపూడి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సహకార బ్యాంకు

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పమిడిముక్కల మండలంలోని పైడికొండల పాలెం, లంకపల్లి, గురజాడ, ఆగినపర్రు, మేడూరు, పెత్తర గ్రామాల్లోని వరి పంట పొలాలు మునిగి చెరువులను తలపిస్తున్న వీరంకిలాకు సహకార బ్యాంకు అధ్యక్షులు మైనేని కోటేశ్వరావు అన్నారు. అకాల వర్షాల వల్ల వరి పంట దెబ్బతిందని, మళ్లీ పంటను నాటాలంటే చాలా ఖర్చు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అకాల వర్షాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చాయని అన్నారు. రైతులకు సహకార బ్యాంకు అండదండగా ఉంటుందని తెలిపారు.



సాయం అందిస్తున్న రామ్ సుధీర్

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పెడన : పెడన మండలం ఉరిమి గ్రామంలోని దళితవాడలో ఇటీవల కురిసిన వర్షాలకు జంగంవెంకట స్వామి ఇల్లు, అలాగే దొండపాటి సాంబశివరావు ఇల్లు కూలిపోయాయి. గురువారం ఉరిమి పర్యటనలో ఉన్న జనసేన నేత యడ్లపల్లి రామ్ సుధీర్‌కి స్థానిక నాయకులు ఈ విషయం తెలియచేశారు. వెంటనే రామ్ సుధీర్ స్పందించి రెండు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5 వేలు చొప్పున మొత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బోయిన ఉదయ భాస్కర్ రావు, దొండపాటి శ్రీనివాసరావు, దొండపాటి వెంకట్రామయ్య, పోలగాని లక్ష్మీ నారాయణ, పుల్లేటి దుర్గారావు, క్రోవి సుందరరాజు, సింగం శెట్టి అశోక్, యర్రపోతు అయ్యప్ప, దారపురెడ్డి నవీన్, బాలుమహేంద్ర, కొండ పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన : పెడన మండలం కొంకేపూడి, కూడూరు గ్రామంలో లజ్జబండ డ్రైన్లు, నడుపూరు, నందిగామ, నేలకొండపల్లి, చోడవరం,ఉరిమి,చెన్నూరు, కలవగుంట, కమలాపురం, చేవేంద్ర గ్రామాలలోని నీట మునిగిన పొలాలను రామ్ సుధీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి తెలుసుకుని సంబంధిత అధికారుల దష్టికి సమస్యను తీసుకువెళ్ళి రైతులకు న్యాయం జరిగే వరకూ రైతాంగానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బోయిన ఉదయ భాస్కర్ రావు, పోలగాని లక్ష్మీ నారాయణ, పుల్లేటి దుర్గారావు, క్రోవి సుందరరాజు, సింగంశెట్టి అశోక్ కుమార్, యర్రపోతు అయ్యప్ప పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రైతుల ఆక్రందనలు : కొనకళ్ల

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయారని టీడీపీ జిల్లా అధ్యక్షులు ,మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో నారాయణరావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, రైతుకు భరోసా లేదు, పంట నష్ట పరిహారం లేదన్నారు. ఎన్నికల ముందు మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, నాలుగు వేల కోట్లతో ప్రకతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామంటూ హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. .ప్రకతి విపత్తుల సమయంలో ఏనాడైనా జగన్ రెడ్డి రైతులను పరామర్శిం చారా?. అని ప్రశ్నించారు. ఈ నష్టపరిహారాన్ని ప్రభుత్వమే భరించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, బత్తిన దాస్, ఇలియాస్ పాషా, కుంచె నాని, తలారీ సోమశేఖర్ పాల్గొన్నారు.

సమాజసేవే రోటరీ క్లబ్ లక్ష్యం

ప్రజాశక్తి-గన్నవరం : సమాజసేవే రోటరీ క్లబ్ లక్ష్యమని రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్ష కార్యదర్శులు జాస్తి విజయ భూషణ్ కుమార్ (బుజ్జి), నర్ర సీతారామారావు అన్నారు. మండలంలోని చిన్న ఆవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల బోధన ఆసుపత్రిలో రోగులకు గురువారం పండ్లు, శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవల్లో రోటరీ క్లబ్ అగ్రగామి అని అన్నారు. స్వచ్ఛంద సేవలు అందించడమే క్లబ్ సభ్యుల లక్ష్యమని చెప్పారు. సేవలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. రోటరీయన్స్ చింతపల్లి సీతారామారావు, టి.ఎస్.ఆర్.కె ప్రసాద్, గన్నే వెంకట్రావు, డాక్టర్ ఏకాంబేశ్వరరావు, డాక్టర్ వై నరసింహారావు, బ్రహ్మం, రాధాకష్ణమూర్తి ఆస్పత్రి ఏవోలు టీవీ సుబ్బారావు, కే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై ప్రజాబ్యాలెట్

ప్రజాశక్తి-సింగ్‌నగర్: విద్యుత్ భారాలను ఉపసింహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును విరమించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో 60, 61, 63 డివిజన్లలో గురువారం ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. ఈ ప్రజా బ్యాలెట్‌లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కే దుర్గారావు, సిహెచ్ శ్రీనివాస్, షేక్ పీర్ సాహిబ్, డివిజన్ నాయకులు పి.సాంబిరెడ్డి, వి.మహేష్, ఎస్.అప్పన్న, మల్లేష్, ఎల్ నిర్మల, వి నాగిరెడ్డి, ఓగిరాల పూర్ణచంద్రారావు, లీలాసాగర్, ఎస్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ సిపిఎం ఆధ్వర్యంలో గొల్లపాలెం గట్టు ప్రాంతంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజా బ్యాలెట్ గురువారం నిర్వహించారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ కంపెనీలకి రాయితీలు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారని విమర్శించారు. ఇంటి అద్దెలతో సమానంగా కరెంట్ బిల్లు పెరుగుతున్నాయన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నాయకులు ఎస్కే బాబ్జి, ఎస్.కె వలి. సిహెచ్ కొండమ్మ. పి.ధనుష్ తదితరులు పాల్గొన్నారు.


సింగ్‌నగర్‌లో...

విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎస్‌సి బాలికల ఇంటిగ్రేడ్ హాస్టల్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు ఎం.రాజు డిమాండ్ చేశారు. పట్టణంలో గల ఎస్‌సి బాలికల హాస్టల్‌ను గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగించకపోతే విద్యార్థులను కలుపుకొని హాస్టల్ దగ్గర ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



వృత్తి నైపుణ్యంతోనే ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడే మహిళలు ఆర్థికాభివృద్ధి చెందుతారని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. గురువారం ట్రస్ట్ కార్యాలయంలో కటింగ్ అండ్ టైలరింగ్ లో శిక్షణ పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్స్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నరసింహారావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కర్లపాటి కొండ పాల్గొన్నారు.

'మణిపూర్ ఘటనలపై రాష్ట్రపతి స్పందించాలి'

ప్రజాశక్తి-నందిగామ: మణిపూర్‌లో చోటుచేసుకుంటున్న ఘటనలపై రాష్ట్రపతి తక్షణమే స్పందించి స్వతంత్ర విచారణను జరిపించాలని, అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్త్రీ విముక్తి సంఘటన నందిగామ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం చందర్లపాడు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి ఎం.కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్‌కు అందజేశారు.

'వరుణ్' టీంలోకి న్యూరో సర్జన్ రామకృష్ణ

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ

కోస్తాంధ్ర ప్రజలకు అత్యున్నత శ్రేణి మృద్రోగ వైద్య సేవలందిస్తున్న వరుణ్ కార్డియాక్ సైన్సెస్ టీంకు ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకష్ణ జత కలిశారు. దీంతో వరుణ్ కార్డియాక్ సైన్సెస్ విస్తతమై వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్‌గా రూపాంతరం చెందింది. ఈ సందర్భంగా వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ ఛైర్మన్, ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్ మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన డాక్టర్ పువ్వాడ రామకృష్ణను తమ టీంలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. డాక్టర్ రామకష్ణ సారథ్యంలోని న్యూరో విభాగం ద్వారా ప్రజలకు మరింత విస్తత శ్రేణిలో సేవలందించేందుకు అవకాశం లభిస్తోందన్నారు. దేశంలోని సుప్రసిద్ధ న్యూరో సర్జన్లలో ఒకరైన డాక్టర్ పువ్వాడ రామకృష్ణ అనేక క్లిష్టమైన కేసుల్లో విజయవంతంగా చికిత్సలందించారని, ఆయన నేతత్వంలో ప్రపంచస్థాయి న్యూరో వైద్య సేవలను ప్రజలకు అందిస్తామని వెల్లడించారు. డాక్టర్ పువ్వాడ రామకష్ణ మాట్లాడుతూ వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ ద్వారా మరింత అధునాతన న్యూరో వైద్య చికిత్సను ప్రజలకు అందజేస్తానన్నారు. న్యూరో సర్జరీ సేవలతో పాటు, హెడ్ ఇంజురీలు, మెదడు, వెన్నెముక సమస్యలు, చిన్నపిల్లలు, నవజాత శిశువుల్లో నాడీ సంబంధ వ్యాధులకు సమగ్ర చికిత్సలను అందిస్తామని తెలిపారు. అన్ని రకాల న్యూరో సమస్యలకూ హెల్ప్‌లైన్ నంబర్లు 9848122144, 9493661879లలో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫేషియల్ సర్జన్ డాక్టర్ ఈదర సురేంద్ర పాల్గొన్నారు.



టిటిడి అటవీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి-విజయవాడ: టిటిడి పరిధిలో పనిచేస్తున్న అటవీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత వెయ్యి రోజులుగా తిరుపతిలో ఆందోళన చేస్తున్న కార్మికులకు మద్దతుగా గురువారం లెనిన్‌సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, టైం స్కేల్ అమలు చేస్తామని ఇచ్చిన హామీ సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అమలు చేయలేదన్నారు. హైకోర్ట్ చెప్పినప్పటికీ పరిష్కారానికి పూనుకోలేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 200 మంది అటవీ కార్మికులు టైం స్కేల్ సాధన కోసం, రెగ్యులర్ కోసం ఆందోళన చేస్తున్నారన్నారు. న్యాయమైన కార్మికుల సమస్యలను టిటిడి యాజమాన్యం పట్టించుకోకుండా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తుందన్నారు. టీటీడీ అటవీ విభాగంలో మొత్తం 362 మంది కార్మికులు పనిచేస్తుంటే ఇందులో 162 మందిని పర్మినెంట్ చేసి మిగిలిన రెండు వందల మంది కార్మికులకు టైం స్కేల్ కూడా ఇవ్వకుండా కార్పొరేషన్‌లో ఏకపక్షంగా కలిపారన్నారు. టిటిడి పాలకవర్గం తన ఇష్టారాజ్యంగా చట్టాలను పక్కనపెట్టి వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు కార్యదర్శి ఏ.కమల, కోశాధికారి ఎం.శ్రీనివాస్, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, నాయకులు వై సుబ్బారావు, ఎస్ సుబ్బారెడ్డి, బాల బొమ్మ లక్ష్మణ, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు సిజెకు స్వాగతం

ప్రజాశక్తి-విజయవాడ: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ గురువారం విజయవాడ నగరానికి చేరుకున్నారు. హైదరాబాద్ నుండి విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ రోడ్డు మార్గాన బయలుదేరి నగరంలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, డిసిపిలు విశాల్ గున్ని, యం.సత్తిబాబు, సబ్ కలెక్టర్ అదితిసింగ్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

డాక్టర్ తేజస్వికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టుగా సేవలందిస్తున్న డాక్టర్ తేజశ్వి జల్లేపల్లికి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ లభించింది. డీఎం కార్డియాలజీ కోర్సులో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఈ స్వర్ణ పతకాన్ని అందజేసింది. ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ తేజశ్వి స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. తేజశ్వి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు రామకోటేశ్వరరావు, విజయ, సోదరుడు రవితేజతో పాటు ఆమె భర్త, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ నిశాంత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్వెన్షల్ కార్డియాలజిస్ట్‌గా ప్రభావంతమైన సేవలందిస్తూ, యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ తేజశ్వికి పలువురు వైద్య ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించడంతో తన బాధ్యత మరింత పెరిగినట్లయిందని, అత్యాధునిక కార్డియాక్ వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేయడమే తన లక్ష్యమని డాక్టర్ తేజశ్వి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



మణిపాల్‌లో రోబోటిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో రోబోటిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను గురువారం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వైద్య రంగంలో అత్యాధునిక సదుపాయాలను కల్పిస్తూ ఎంతో మందికి మణిపాల్ హాస్పటల్ వైద్య సేవలను అందిస్తుందన్నారు. మణిపాల్ హెల్త్ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ డాక్టర్ సుదర్శన్ బల్లాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా వివిధ స్పెషాలిటీస్‌లో రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీస్‌ను పరిచేయం చేస్తున్నట్లు తెలిపారు. అడ్వాన్స్‌డ్ నాల్గో తరం డావిన్సీ , రోబోటిక్ సహాయంతో శస్త్ర చికిత్సలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంకాలజీ, గ్యాస్ట్రో ఇంటెస్టినల్, బేరియాట్రిక్, యూరాలజీ, థొరాసిక్, గైనకాలజీ, జనరల్ సర్జరీ విభాగంలో సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రోబోటిక్ సర్జరీల ద్వారా సర్జన్స్‌కు ఖచ్చితత్వం, నియంత్రణ ఉంటుందన్నారు. చిన్నపాటి గాటు, సర్జరీ సమయంలో తక్కువ నొప్పి ఉంటుందని, తక్కువ రక్తం కోల్పోవడం ఉంటుందని తెలిపారు. సర్జరీ అనంతరం త్వరగా కోలుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మణిపాల్ హస్పటల్స్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి పాల్గొన్నారు.





అవగాహనతోనే మానవ అక్రమ రవాణా నివారణ

విజయవాడ : ప్రపంచ మానవ అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం ప్రచారంలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికారా సంస్థ, ఐజెయమ్, నవజీవన్ బాల భవన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ మనోరమ హోటల్‌లో మానవ అక్రమ రవాణాపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ సేవాధికారా సంస్థ సెక్రటరీ, జిల్లా సెషన్ న్యాయ మూర్తి ఎం.బబితా మాట్లాడుతూ అవగాహనతోనే మానవ అక్రమ రవాణాని అరికట్టవచ్చన్నారు. మానవ అక్రమ రవాణా వల్ల వ్యక్తుల నుండి శ్రమ దోపిడీ, లైంగిక దోపిడీ లేదా ఇతరులు ఆర్థికంగా ప్రయోజనం పొందే కార్యకలాపాల కోసం చేస్తారన్నారు. జిల్లా న్యాయ సేవాధికారా సంస్థ సీనియర్ సివిల్ జడ్జి కృష్ణయ్య మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా రెండో అతిపెద్ద ఆదాయ వనరుగా మారిపోయిందన్నారు. అనంతరం వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్‌ను ప్రారంభించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ డైరెక్టర్ ఫాదర్ తంబీ జోసెఫ్, హైకోర్ట్ అడ్వొకేట్ రోసీన్ రాజన్, బాలల న్యాయ విభాగం సభ్యులు అన్నామణి, జిల్లా బాలల రక్షణ అధికారి వై.జాన్సన్, వాసవ్య మహిళ మండలి డైరెక్టర్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో పాల్గొనండి

ప్రజాశక్తి-విజయవాడ

ఉత్తమ ర్యాంక్ సాధనే లక్ష్యంగా స్వచ్ఛ సర్వేక్షణ్-2023 ఫీడ్‌బ్యాక్ కార్యక్రమంలో నగర ప్రజలందరూ పాల్గొని తమ స్పందనను తెలియజేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గురువారం కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ నగర పరిశుభ్రతను పరిగణలోకి తీసుకొని ప్రజలు వారి వారి స్పందనను తెలపాలని కోరారు. https://vfcityprod.sbmurban.org, https://www.mygov.in/mygov-survey/swachhsurvekshan2023 లింకుల ద్వారా, గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ల ద్వారా ఫీడ్ బ్యాక్‌ను అందించాలని ప్రజలను కమిషనర్ కోరారు. మొత్తం సర్వేలో తొమ్మిది ప్రశ్నలకు అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరారు.

